## Bank PO Exams

# Tips for English Language Section

- Mr. Manoj Sethi
Course Director,
Bank Exams,
T.I.M.E,
Hyderabad



In all the bank exams, the verbal sections tests the candidate's familiarity with grammar, vocabulary, and thought flow, in separate questions and in reading comprehension tasks.

The question that many ask is - how should one approach the section? This would depend on the candidate's familiarity with English.

- Those who are comfortable with grammar and vocabulary would do well to deal with these questions first, since they can answer such questions quickly with a reasonable assurance of accuracy. They could then move on to the other tasks such as paragraph sequencing and reading comprehension, which need a little more time.

- Those who understand the language but are not sure of its intricacies should first look at the RC questions and then the paragraph sequencing questions. These can be answered with some correctness since what is needed is general understanding of context along with recognition of logical thought-flow. Other questions can be attempted after this.

When attempting RC passages, candidates should first read through the passage without getting into analysis of the ideas presented. With this they will get an (i) an outline of the key ideas and how they are arranged, and (ii) the overall theme. The simpler questions can be answered with this. The questions based on contextual meaning and questions of analysis will require closer reading, but now the candidate would know which parts need to be re-read.

When attempting the paragraph sequencing questions, the candidate must read through all the sentences, and plot the sequence. This would mean recognising the context, the overall theme, and the purpose of the paragraph. The candidate should watch out for pointers, such as grammatical connectives and references, as well as logical connections between the lines.



When attempting a 'cloze' passage (the paragraphs with multiple blanks to be filled with appropriate words) the candidate must attempt to grasp the overall content of the paragraph

and recognise the thoughts that would fill the blanks. The candidate should also consider the other key words in the sentences, to see what sort of sense they provide, of the context. With the use of these 3 aspects together, it will be possible to fill in the blanks with the appropriate words.

The same approach (as in the previous paragraph) would help the candidate fill in the blanks in the sentences that present 2 blanks and pairs of words.

For grammar based questions, the candidates should read through the sentences, identify the main ideas (main clauses) and subideas (subordinate phrases or clauses); examine the thought-flow in each; examine the connectives; and finally, examine the placement of qualifiers. This will help in spotting errors and in identifying appropriate corrections.

In all cases, the candidates must read through the content, (whether the directions to the questions, or the question statements, or the choices), with care, so as not to miss small detail.

Above all, the important thing is not to get stuck on a question. A difficult question should be given a little more time, but only a little. If it takes too long, it is better to leave it and move on, so as to make best use of the available time.

In short, the candidate should proritise according to his or her strengths, be careful in the attempts, and be judicious in time management. With this, it will be possible to perform well in the verbal segment of the bank exams.

---

## పాలిటీ - (సివిల్స్ / గ్రూప్- 1, 2 - డీఎల్ / జేఎల్ గైడెన్స్)

# రాజకీయ పార్టీలు

బి. కృష్ణారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ



(గతవారం తరువాయి)

### కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా సిపిఐ (ఎం)

1964 జూలైలో భారత కమ్యూనిస్టు పార్టీలో చీలిక ఏర్పడిన తరవాత సిపిఐ (ఎం) స్వతంత్ర పార్టీగా అవతరించింది. పుచ్చలపల్లి సుందరయ్య, జ్యోతిబసు, ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్, హరికిషన్‌సింగ్ సుర్జీత్ మొదలైన వామపక్ష నాయకులు ఈ పార్టీ స్థాపకుల్లో ప్రముఖులు.

సైద్ధాంతిక విధానాలు

- కార్మికుల నాయకత్వంలో నిజమైన ప్రజా ప్రాతినిధ్యం గల ప్రజాస్వామ్య రాజ్యాన్ని స్థాపించడం.
- ప్రజల సార్వభౌమాధికారాన్ని ప్రతిఫలించే కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం.
- భారత రాష్ట్రపతికి గల అత్యవసర అధికారాలను తొలగించడం.
- రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు ఇవ్వడం.

### భారత కమ్యూనిస్టు పార్టీ (ఎం.ఎల్)

1964లో కమ్యూనిస్టు పార్టీలో ఏర్పడిన చీలిక వల్ల సిపిఐ (ఎం)లోని కొందరు మావో భావజాలంతో సిపిఐ (ఎం.ఎల్) పార్టీగా అవతరించారు.

విధానాలు

- బూర్జువా ప్రజాస్వామ్య ఎన్నికలను ఈ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది.
- ఉదార ప్రజాస్వామ్య సంస్థలను వ్యతిరేకిస్తుంది.
- వీరికి విప్లవాత్మక పద్ధతులైన వర్గ నిర్మూలనం, గెరిల్లా చర్యలపై నమ్మకం ఉంది.
- సంప్రదాయ, తిరోగమన, భూస్వామ్య, బూర్జువా వర్గాలను నిర్మూలించాలంటే ప్రజలను వ్యవస్థీకరించడం ద్వారానే సాధ్యమవుతుందని ఈ వర్గం నమ్ముతుంది.

ఈ పార్టీలోని నాయకుల మధ్య వైరుధ్యాలుండటంతో చాలా ముఠాలు, వర్గాలు ఏర్పడ్డాయి. వీటిలో చారు మజుందార్ వర్గం, నక్సలైట్లు, సత్యనారాయణ్‌సింగ్ వర్గం, పీపుల్స్ వార్ గ్రూప్ వంటి దాదాపు 7 వర్గాలున్నాయి. పీపుల్స్‌వార్, ఎంసిసి విలీనమై కొంతకాలం కిందట సిపిఐ (మావోయిస్టు) ఏర్పాటయింది. ఈ వర్గాలు హింసాత్మకమైన, వినాశకరమైన పద్ధతులను అవలంభించడం వల్ల వాటిని కేంద్ర, రాష్ట్రాలు నిషేధించాయి.

### జనతాపార్టీ

1977, జనవరి 23న జనతాపార్టీ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఏర్పడింది. దానికి మొరార్జీ దేశాయ్ అధ్యక్షుడు. చరణ్ సింగ్ ఉపాధ్యక్షుడు. 1977, మే 1న భారత రాజకీయాల్లోకి ప్రవేశించింది. జగ్‌జీవన్‌రామ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీ కూడా జనతాపార్టీలో చేరింది. అలా జనతాపార్టీలో ఐదు పార్టీలు అంటే కాంగ్రెస్ (ఓ), బికెడి, జనసంఘ్, సోషలిస్ట్, సిఎఫ్‌డిలు విలీనమయ్యాయి. జనతాపార్టీ ఆరో లోక్‌సభలో రికార్డు స్థాయిలో సీట్లను గెలుచుకొని అధికారాన్ని చేపట్టింది.

### భారతీయ జనతాపార్టీ (బిజెపి)

జనసంఘ్ (శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అధ్యక్షునిగా ఉన్న) సభ్యులు వేర్వేరు పేర్లతో పునర్ వ్యవస్థీకృతమైన పార్టీయే భారతీయ జనతాపార్టీగా 1980 ఏప్రిల్ 6న ఏర్పడింది. దీనికి ఒకే దేశం, ఒకే జాతి, ఒకే చైతన్యంపై నమ్మకముంది.

బిజెపి ఆవిర్భావ సమయంలో అఖండ భారత్ అనే భావన ప్రకటించింది. బిజెపి 13వ లోక్‌సభలో నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్‌లో ప్రధాన భాగస్వామిగా ఉండి, కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరిచింది.

లక్ష్యాలు

- భారతదేశమంతటికీ ఏకకేంద్ర రాజ్యాన్ని స్థాపించడం.
- రాష్ట్రాల్లో విధాన మండళ్ల రద్దు.
- సురక్ష, సుచరిత, స్వదేశీ, సమరస్తా, స్వరాజ్య అనే ఐదు భావనల అమలుకు ఈ పార్టీ కృషి చేస్తుంది.
- అయోధ్యలో రామమందిర నిర్మాణం, 370వ ఆర్టికల్ రద్దు, ఉమ్మడి సివిల్‌కోడ్ అమలుకు ఈ పార్టీ కట్టుబడి ఉంది.

### బహుజన్ సమాజ్‌పార్టీ (బిఎస్‌పి)

- కాన్షీరామ్ 1984లో స్థాపించారు.
- అణగారిన వర్గాల ప్రయోజనాల పరిరక్షణయే పార్టీ ప్రధాన ఆశయం.
- మనుపు ప్రవచనాలను, సమాజంలో అగ్రవర్గాల ఆధిపత్యాన్ని ఈ పార్టీ వ్యతిరేకిస్తుంది.
- మాయావతి నాయకత్వాన ఈ పార్టీ నాలుగుసార్లు అధికారంలోకి వచ్చింది.

## ప్రాంతీయ పార్టీలు

### తెలుగుదేశం పార్టీ (టిడిపి)

ఈ పార్టీని 1982, మార్చి 27న ప్రముఖ చలనచిత్ర నటుడు ఎన్.టి.రామారావు స్థాపించారు. ఈయన 1983, 1984, 1994లలో మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. 1984 ఆగస్టులో ఈ పార్టీలో మొదటిసారిగా చీలిక వచ్చింది. నాదెండ్ల భాస్కరరావు ఈ పార్టీని వీడి చీలిక వర్గానికి నాయకత్వం వహించారు. 1995 ఆగస్టులో పార్టీ మరోసారి చీలిపోయింది. చీలిక వర్గ నాయకుడైన చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని పార్టీయే నిజమైన పార్టీగా ఎన్నికల సంఘం గుర్తించింది. ఈ పార్టీ తెలుగుజాతి ఆత్మగౌరవం అనే నినాదంతో అధికారంలోకి వచ్చింది.

లక్ష్యాలు

- పేదలకు నిత్యావసర వస్తువులను అందించడం.
- మహిళా సాధికారికత.
- సామాన్యుడి ముంగిట పరిపాలనను అందించడం.
- షెడ్యూల్డ్ కులాలు, తెగలు, బలహీన వర్గాల సంక్షేమాన్ని పెంపొందించడం.

### ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె)

సి.ఎన్.అన్నదురై 1949 సెప్టెంబర్ 17న డిఎంకె పార్టీని స్థాపించారు. 1972లో ఒకసారి, 1977లో రెండోసారి ఈ పార్టీలో చీలికలు వచ్చాయి.

విధానాలు

- రాష్ట్రాలకు ఎక్కువ స్వయంప్రతిపత్తి.
- హిందీ భాషను వ్యతిరేకించడం.
- పనిహక్కును ప్రాథమిక హక్కుల జాబితాలో చేర్చడం.

### అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)

కరుణానిధి పనితీరుతో విభేదించి ఎం.జి. రామచంద్రన్ 1972 అక్టోబర్‌లో అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగంను స్థాపించారు. 1977 నుంచి 1987 వరకు ముఖ్యమంత్రిగా ఉన్నారు. 1987లో ఆయన మరణం తరవాత జయలలిత పార్టీ జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు.

విధానాలు

- భాషా, సాంస్కృతికపరమైన విషయాల్లో రాష్ట్రాలకు మరింత స్వయంప్రతిపత్తి.
- అన్ని రంగాల్లో మహిళలకు 50 శాతానికి పైగా రిజర్వేషన్లు.
- ప్రజాపంపిణీ వ్యవస్థను మెరుగుపర్చడం.
- బోధనా మాధ్యమంగా తమిళభాషను ప్రవేశపెట్టడం.

### శిరోమణి అకాలీదళ్

- శిరోమణి అకాలీదళ్ పార్టీని మాస్టర్ తారా సింగ్ 1921లో పంజాబ్‌లో స్థాపించారు.
- 1967 తరవాత ఆ పార్టీలో చీలిక వచ్చింది. ఒక వర్గానికి సంత్ ఫతేసింగ్, మరో వర్గానికి జ్ఞాని భూపేందర్‌సింగ్ నాయకత్వం వహించారు.
- 1984లో ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ బ్లూస్టార్‌ను వ్యతిరేకించింది.
- ఈ పార్టీ శిరోమణి ప్రబంధ కమిటీకి విధేయత చూపుతుంది.

విధానాలు

- ఆనందపూర్ సాహిబ్ తీర్మానాన్ని అమలు చేయడం.
- వాటికన్ సిటీ తరహాలో అమృతసర్‌ను పవిత్రపట్టణంగా రూపొందించడం.
- సిక్కుల ప్రయోజనాలను కాపాడటం.
- రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తిని కల్పించడం.

(మిగతా వచ్చేవారం)

---

- **ఇంగ్లిష్ మాట్లాడే దేశాల్లోని అతి పురాతన యూనివర్సిటీ ఆక్స్‌ఫర్డ్. దీని ప్రారంభానికి సంబంధించిన కచ్చితమైన తేదీ తెలియనప్పటికీ, క్రీ.శ. 1096 నుంచి ఇక్కడ బోధన జరుగుతోంది. 1167 నుంచి ఈ యూనివర్సిటీ విపరీతంగా అభివృద్ధి చెందింది. ఆక్స్‌ఫర్డ్‌కు 39 ఇండిపెండెంట్, సెల్ఫ్ గవర్నింగ్ కాలేజీలున్నాయి. ఇక్కడ చదువుకునే విద్యార్థుల సంఖ్య 22,000 కంటే ఎక్కువే. వీరిలో పావువంతు మంది విదేశీ విద్యార్థులే. యు.కె.ని పాలించిన 25 మంది ప్రధానులు ఆక్స్‌ఫర్డ్ పూర్వ విద్యార్థులే. భారత్ సహా పలు దేశాలకు చెందిన ప్రముఖులు, నేతలు సైతం ఇక్కడ చదువుకున్నవారే.**